# విచిత్ర రహస్యం

"ఏమిటి సంగతి! మళ్ళీ వచ్చావేం!" అని ఆశ్చర్యంతో కనుబొమలు పైకి ఎగరేస్తూ అన్నాడు ఇన్‌స్పెక్టరు రామచంద్రరావు. నీడలు కనిపించేటట్లు పాలిష్ పెట్టిన బ్రౌన్ బెల్టూ, బంగారపు రంగులు ప్రకాశిస్తున్న గుండీలూ ఆయన హోదాని చాటుతున్నాయి. అయిదుగజాల దూరంనుంచే విగ్రహంలాగా నిలబడి సలాంచేసి జరూరు పిల్లల్లాగా పక్కకి వెళ్ళిపోవటాన్ని బట్టి ఆయన అధికారబలాన్ని తేలిగ్గా గ్రహించుకోవచ్చు. తిరిగే ఫంకాకూడా ఆయనకి భయపడుతున్నట్లుగా మెల్లిగా చప్పుడు కాకుండా కదులుతోంది.

"అయ్యా! నిన్న రాత్రి మునిసిపల్ కౌన్సిలర్ ముకుందరావుని హత్యచేసింది నేనే నండి. నన్ను నిర్బంధించండి. నా అంతట నేనే వచ్చి బుద్ధిపూర్వకంగా లొంగిపోతున్నాను" అంటూ జంకూగొంకూ లేకుండా నిలబడ్డాడు భీమయ్య. పేరులో భీమయ్యేగాని ఆకారంలో కాదు. సడికాయమనిషి. నొక్కులుగావున్న నెరిసిన క్రాపూ, వారంరోజులు పెరిగినగడ్డం. కనుబొమలమధ్య చిన్నప్పుడు పెద్దలు ముద్రవేసిన గుండ్రటిమచ్చా. ఒకసారి అమనిషినిచూస్తే మరిచిపోవటం కష్టం.

ఇన్‌స్పెక్టరుగారు మరిచిపోలేకపోవటానికి మరీబలమైనకారణం ఇంకొకటివుంది. అందుకే భీమయ్యకేసి చురచుర చూస్తూ 'నీకిదొక ఆగడంగావుందే! ఈసారి ఇల్లా వచ్చావంటే నిన్ను పిచ్చాసుపత్రికి పంపిస్తాను. జాగర్త! ఇక్కడుంటే మాప్రాణాలు తీసేస్తున్నావు నిలువునా!" అన్నాడు.

భీమయ్య ప్రాధేయపూర్వకంగా "కాదు బాబూ! మీ కాళ్ళు పుచ్చుకుంటున్నాను. హత్యచేసింది నేనేనండి. నన్ను త్వరగా అరెస్టుచెయ్యండండి" అన్నాడు.

"ఈ ఆటలు నా దగ్గిరసాగవు. ఈసారి ఇల్లోవస్తే తేలిగ్గా బైటపడేమాట వట్టిది. అయినా నువ్వే హత్యచేసినట్లు మాకు నమ్మకం కలిగేదాకా నిన్ను అరెస్టు చెయ్యటానికి వీల్లేదు. ఫో" అని కసురుకున్నాడు.

ఇంతలో కొందరు పోలీసులు నేరస్తులని పసిపట్టకోటంలో మంచి తర్ఫీదు పొందిన ఒక కుక్క సాయంతో అసలు హంతకుణ్ని గాలించి పెడరెక్కలు విరిచి కట్టి లాక్కొని వచ్చారు. విచారించగా హత్యకి ఈమధ్య జరిగిన ఎన్నికల్లో పెరిగిపోయిన కక్షలు కారణమని తేలింది. ఓడిపోయిన పక్షానికి చెందిన వాళ్ళ ప్రోత్సాహంతో హంతకుడు ముకుందరావుగారిని నిన్నరాత్రి హత్యచేసి పారిపోయాడు.

ఇన్‌స్పెక్టరు తోకతొక్కిన తాచులాగా బుసకొట్టి "ఏం భీమయ్యా! నాతో చెలగాటం ఆడితే ఈసారి నిన్ను పిచ్చి ఆస్పత్రికి పంపేస్తాను. వినుకున్నావో! ప్రతిసారి నేనేఅని తయారవుతావా!" అని కసురుకున్నాడు.

"నిజంగా నేనే హంతకుడినండీ! నా మాట నమ్మండి" అని బతిమాలుకున్నాడు, భీమయ్య.

"వ్యాపారం దివాలా తీసినప్పటినుంచీ ఈయనకి మతి సరిగాలేదండి. ఎక్కడ హత్యజరిగినా తనే హంతకుణ్నని సరాసరి స్టేషనుకివచ్చి చెప్తాడు సార్!" అంటూ హెడ్ కానిస్టేబుల్ భీమయ్యని బైటికి గెంటివేశాడు.

## "అమరేంద్ర"

"ఈసారివస్తే ఊరికే వదలను. తగినశాస్తి చేస్తాను" అంటూ ఇన్‌స్పెక్టరు గట్టి నిశ్చయాన్ని వెల్లడించాడు. ఆయనకి ఇంత కోపం రావటానికి కారణం లేకపోలేదు. భీమయ్యమాట నమ్మి అరెస్టుచేసినందుకు ఆయనకి పరాభవం జరిగింది. పైఅధికారులవల్ల నానామాటలూ పడ్డాడు. కొన్నేళ్ళకిందట కాంచనలత అనే చిల్లరవేషాలు వేసిన సినిమాతార హత్య జరిగింది. తనే హత్యచేశానని భీమయ్యవచ్చి లొంగిపోయాడు. నిజమే అనుకొని నిర్బంధంలో వుంచాడు. భోగట్టా చేసేసరికి అసలు విషయం బైటపడింది. ఆతారకోసం ఇద్దరు యువకులమధ్య ఘర్షణ జరిగింది. చాలా కాలంనుంచీ సంబంధం వున్నవాణ్ని తోసిరాజని కొత్తవాణ్ని చేరదీసిందనే కడుపుమంటతో పాతవిటుడు కాంచనలత ప్రాణం తీశాడు. ద్వేషంగామారిన మోహం భీకర విషసర్పమై ఆమె నిండుప్రాణాలు తీసింది. ఆమె ఆరాధకుల్లో భీమయ్యకూడా ఒకడన్నమాట నిజమే. కాని హత్యతో అతనికేమీ సంబంధంలేదని తేలింది. నలుగురిలోనూ ఇన్‌స్పెక్టరు రామచంద్రరావు తల కొట్టేసినట్లయిపోయింది. భీమయ్య తనని గాడిదని చేయటానికి ఈ నాటకం ఆడినట్లు తోచింది. తన విరోధులెవరైనా భీమయ్యకి పురిఎక్కించి ఇట్లా చేయించారేమోనని అనుమానం కలిగింది.

అయినా ప్రతిసారీ ఇదేం వినోదమూ! ఎంత ప్రమాదంతో కూడిన వినోదం! దీనివల్ల భీమయ్యకి కలిసివచ్చేదేమిటి? మతివున్న మనిషి ఎవరూ ఇటువంటిపని చెయ్యడు.

భీమయ్యమటుకు నిశ్చింతగా వెళ్ళిపోయాడు. ముఖంలో ఎటువంటిభావమూ పొడగట్టలేదు. దాన్నిబట్టి పిచ్చికి వెయ్యి విధాలు అనే అభిప్రాయం పోలీసు అధికారులందరి మనస్సుల్లోనూ వేళ్ళు నాటుకుంది.


## 2

పగపట్టిన సర్పం భీమయ్య!

అప్రాకొన్నే మూడంతస్తుల మేడలో కులుకుతున్న భూషయ్యా తనూ వీధిబడిలో కలిసి చదువుకున్నారు. ఈనాడు తన కాపురము పూరిగుడిసెలోకి దిగజారిపోయింది. భాగ్యదేవత చెరిగిపోయిన చండ్రనిప్పుల వేడికి తట్టుకోలేక భార్య వెళ్ళిపోయింది. ఒకప్పటి వైభవాన్ని తలుచుకుంటూ కుమిలి కుమిలి కళ్ళు మూసింది.

ఒక్క కొడుకుతప్ప తనకు నాఅన్నవాళ్ళు లేరు. వాడికి పెద్దచదువు చెప్పించాల్సిన సమయం వచ్చేసరికి బండి బోల్తాకొట్టింది. పరిస్థితి చతికిలపడింది.

తనని ఉద్ధరించేసినట్లు, తన కేదో మహోపకారం వొరిగించినట్లు తన కొడుకు శేఖరా



# విచిత్రరహస్యం

వీరి హృదయం రూపాయల ఉద్యోగం ఇచ్చాడు భూమయ్య.

ఒకప్పుడు సమానహోదాలో మెలిగిన భూమయ్యదగ్గర తనకొడుకు ఉద్యోగం చేస్తున్నాడు. ఇప్పుడు భూమయ్య కారులో పోతూ తను దారిలో ఎదురైతే కొరకొరా చూస్తాడు కాని నోరువిప్పి పలకరించడు.

ఈ భూమయ్యకాదా తన సర్వనాశనానికి మూలకారణం? యుద్ధకాలంలో తనని వ్యాపారంలోకి దింపాడు. నష్టం చూపించాడు. తనచేత ఉన్న పొలమంతా అమ్మించాడు. పెళ్లాం మెళ్లో పుస్తెలుతప్ప అన్నీ హరించుకుపోయినయ్.

ఇద్దరమూ మునిగిపోతున్నామని భీమయ్య భ్రమపడ్డాడు. చిన్ననాటి చెలికాడుకదా అని ఎంతో నమ్మకున్నాడు.

కాని భీమయ్యని నట్టేట్లోముంచి ఇట్టే ఒడ్డునతేలాడు భూమయ్య. అంతస్తుల మేడ...పొగాకు వ్యాపారం...బియ్యపు మిల్లు...అంతా గారడీగా తోచింది. ఒకరి కంట కన్నీరుచిందితే కాని ఇంకొకరియింట పన్నీరు చిలకదు కాబోలు! ఒకరి గుండెల్లో చీకటి ముసురుకుంటే కాని ఇంకొకరి గుండెల్లో దివ్వెల మిసమిసలాడవు కాబోలు!

అప్పటినుంచీ భీమయ్య చిత్రంగా మారిపోయాడు. అతని మనస్సులో ఏముందో ఎవరికీ తెలియదు. దారంతెగిన గాలిపటంలాగా కొట్టుకుపోయాడు. ఎక్కడ వుంటాడో, ఎప్పుడు తింటాడో ఎలా కాలంగడుపుతాడో ఎవరికీ తెలియదు. కన్నకొడుకుని మాత్రం రోజు కొకసారి కళ్లారా చూసుకుని కడుపులో మంట చల్లార్చుకుంటాడు.

ఒకసారి కొడుకు చదువుకోసం రెండు వేలు అప్పుగాయిమ్మని భూమయ్యదగ్గరికి వెళ్లాడు. ఎదురుగా నోట్లు ఖాళీగావున్నా మాట్లాడలేదు. "ఏమిటి? రెండువేలు అప్పా? నీకా?" అని హేళనగా నవ్వాడు. భీమయ్యగుండెలు భగున మండిపోయినయ్.

"కాని కాలంకల్తే వంద పాము కరుస్తుంది." అనుకుంటూ మెదలకుండా వెళ్లిపోయాడు.

అప్పటినుంచీ భూమయ్య ముఖం చూడలేదు. ఆ గడప తొక్కలేదు.

అప్పటినుంచి ఏమూల హత్య జరిగినా తనే హంతకున్నని చెప్పి పోలీసులదగ్గరికి వెళ్లాడు. ఈ వింత ప్రవర్తనకి మతి చాంచల్యమే కారణమా? అతని అంతరంగంలో ఏముందో అంతర్యామికి తప్ప ఇంకెవరికీ తెలియదు.

## 3

ఆ వార్త విని పట్టణమంతా అట్టుడికిపోయింది. భూమయ్య రోజూ పడుకునేముందు పాలు తాగేవాడు. ఆ రాత్రి పాలగ్లాసు పట్టుకుని వెళ్ళినకూతురు కోమలి ఆ రక్త ప్రవాహంచూసి కళ్ళు తిరిగిపోయి "నాన్నా" అని కేక వేసి స్పృహ తప్పి పడిపోయింది.

తోటమాలి నౌకరూ వంటమనిషీ అంతా పరుగెత్తుకొచ్చారు. తోటలో చీకట్లో ఒకమూల నక్కివున్న శేఖరాన్ని అనుమానం మీద పట్టుకున్నారు. వెంటనే పోలీసులకి టెలిఫోను చేశారు.

అంతచీకట్లో అక్కడికెవచ్చి తోటలో దొంగలాగా నక్కి కూచున్నందువల్ల అందరికీ శేఖరం మీదనే అనుమానంగావుంది. అతని దగ్గర ఆయుధా లేమీ కనబడలేదు. చేతులమీద ఒక్క రక్తపు మరకైనా లేదు. కాని ఆ వేళప్పుడు అక్కడికి శేఖరం ఎందుకు రావాలన్నదే అందరికీ ప్రశ్న.

దానికి తనే కారణమని చెప్పగల ధైర్యం కోమలికి లేకపోయింది. కొన్నాళ్ళనుంచీ తను రహస్యంగా శేఖరాన్ని మల్లెపొదదగ్గర కలుసుకుంటున్నట్టు వెల్లడిచేయగల సాహసం కోమలికి లేకపోయింది.

తను వచ్చిన హేతువు నలుగురిలోనూ చెప్పి తనకి మనసిచ్చిన కోమలిని అవమానపరచటం శేఖరానికి సుతరామూ ఇష్టంలేకపోయింది. ఎవరెన్ని ప్రశ్నల బాణాలతో గుచ్చినా చలనంలేని రాయిలాగా నిలబడిపోయాడు. జరిగిన ఘోరానికి నిర్ఘాంతపోయి నోటమాటరాక దిక్కులు చూస్తూ వుండిపోయాడు.

ఆరోజు సాయంకాలం భీమయ్య భూమయ్య గుమాస్తాలందరి ముందూ శేఖరాన్ని అనవసరంగా మాటలు విసిరాడు. నీకు పనిచేతకాదు. నీకు జీతం ఇవ్వటం దండగ అని దురుసుగా అన్నాడు. అభిమానం చంపుకోలేక, అవమానం సహించలేక అప్పటికప్పుడే శేఖరం ఉద్యోగానికి రాజీనామా ఇచ్చేశాడు. "ఏం చూసుకుని నీకింత తలపొగరు?" భూమయ్య గర్జించాడు. "ఇంత [illegible]చంలో బతకలేకపోవు లేవయ్యా!..." గట్టిగాఅనేసి శేఖరం బైటికి వెళ్ళిపోయాడు.

ఈ సంఘటన శేఖరంమీద అనుమానానికి మరింత బలం ఇచ్చింది. వెంటనే సంకెళ్లు వేసి శేఖరాన్ని స్టేషనుకి తీసుకు పోయారు.

మర్నాడు పొద్దున్నే భీమయ్య పోలీసు స్టేషనుకి వెళ్లాడు. "బాబూ నేనే ఈ హత్య చేశానండీ!" అని అధికారి రామచంద్రరావుకి విన్నవించుకున్నాడు.

ఆయన ఉగ్రుడైపోయి "మళ్ళవచ్చావా?" అంటూ కుర్చీలోంచిలేచి జుట్టుపట్టుకొని రెండుచెంపలూ వాయించి సంకెళ్ళు వేయించి ఎండలో నిలబెట్టించాడు. "ఇదేం తమాషా అనుకున్నావా?" అని కళ్ళతో నిప్పులు కురిపించాడు.

"నిజం బాబూ! నా మాట నమ్మకపోతే నేనేం చెయ్యను?" అని గొణుగుతూ ఎండలో నిలబడ్డాడు.

పక్కనేవున్న చీకటిగదిలోంచి "కొట్టకండి బాబూ, చంపెయ్యకండి. నిజం చెబుతున్నాను. నేనేపాపమూ ఎరగను" అని అరుపులూ ఏడుపూ దీనంగా వినిపిస్తున్నయ్. పశువుని బాదినట్టు కొట్టే దెబ్బలు ఛళ్ళున మోగుతున్నయ్. కంఠం చాలా




## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవుచున్నది, మీ సరియైన దశ గురించిన్నీ మీరు తెలుసుకోవగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జిలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంప బడును. మేము పంపిన ఫోర్కాస్టు మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.

చీకంగా వినిపించి ఎవరా అని ఆలోచిస్తున్నాడు.

ఇంతలో ముక్కులోంచి కెప్టెన్ కరదల కొడుతున్న మనిషిని తెచ్చి పోలీసు జవాను అధికారి ముందు నిలబెట్టాడు. ఆసామీ తల కూడా గజగజా వణికిపోతున్నాడు. ముక్కు లెక్కి కెప్టెన్ తడిసి ముద్దైన శంకరంలాగా ఉన్నాడు. ఎవరూ? కళ్ళు పెద్దవి చేసి చూశాడు. అనుమానం లేదు. శేఖరమే. తన శేఖరమే!

"తండ్రీ!" అని ఆర్తనాదంతో భీమయ్య కంఠం తడి ఆరిపోయి మాట పెగిలి రాలేదు. కళ్ళు తిరిగిపోతున్నాయ్. కాళ్ళు పట్టుతప్పిపోతున్నాయ్. కాళ్ళకింద నేల రసాతలానికి అణగారిపోతోంది. వడివడిగా చేజారిపోయిన భయంతో చక్కున చేతులు పట్టుకున్నాడు.

శేఖరం ముఖాన నీళ్ళజల్లి, ఉంచినీళ్ళు తాగించి కుర్చీ దాదరంగా కొట్టటం మొదలు పెట్టాడు. భీమయ్యని పరంకోశం చిత్రహింసకి గురి అవుతున్న కన్నకొడుకుని చూస్తుంటే కడుపు తరుక్కుపోతోంది. ఇన్నేళ్ళనుంచి తను చేసిన పశ్చాత్తాపం భగ్నమైపోయింది. తనుపన్నిన వలలో నిరపరాధియైన కన్నకొడుకు చిక్కుకొన్నాడు. భీమయ్యని పశ్చాత్తాపం పెంచేస్తేని శిక్ష మీద పడబోతోంది. భీమయ్య తలమీద పిడుగు పడినట్లయింది. మానవుల పంకిల్యాలని తొలగూడు చేసే బలీయమైన అదృశ్యశక్తి ఎక్కడో ఉన్నదనే సత్యం మెరుపులాగా మనసులో తళుక్కుమన్నది. అంతా అయ్యప్రదంగా ముగించాలని మురిసిపోయే సమయంలో అనుకోకుండా అంతా తలక్రిందులైపోతోంది.

"బాబూ! వాణ్ని వదలకండి. ఈ పాలి మాట వచ్చిందండి. నిజంగా హత్యచేసింది నేనే! వాడు నిర్దోషి. వాణ్ని బాధించకండి" అని కాళ్ళమీదపడ్డాడు. ఇన్స్పెక్టర్ రామచంద్రరావు బూటుకాలితో తన్నబోయి భీమయ్య కళ్ళలో నిండిపోయిన కన్నీళ్ళు చూసి తమాయించుకున్నాడు.

"నిజం చెబుతున్నాను బాబూ! నా కూతురిగా ఈ నిర్దోషి బాధలు పడుతున్నాడు. ఈ హత్యచేసినది నేనేనండి. తినికొంపనే నేనే నచేశానండి. కలతచెందుతున్నాను. నిజంగా హత్య చేసినవ్యాడు నామీద ఎవరికీ అనుమానం రాకుండా ఉండాలని ఆశించాను. అందుకే చెయ్యని హత్యలన్నీ నేనే చేశానని చెప్పి వేసుకుంటే వాణ్ణి. నిజంగా హత్యచేసినప్పుడుకూడా ఎప్పటిలాగే నమ్మి ఒప్పుకుంటే పిచ్చివాడని చెప్పి పొమ్మంటారని అనుకున్నాను. కాని ఇలా జరుగుతుందనుకోలేదు. నా పథకం నాకన్నకొడుక్కే ప్రాణాంతకంగా పరిణమిస్తుందని కలలో కైనా అనుకోలేదు బాబూ!" అని రామచంద్రరావు పాదాలు పట్టుకున్నాడు.

"నిజంగా హత్య చేశావా నాన్నా?" అని శేఖరం అడుగుతున్నాడు.

"చేశా. ముష్కరుణ్ణి చేశా. నన్ను సర్వనాశనం చేసిన ఆ దుర్మార్గుణ్ణి ఉపయుక్తం రాదు. నా కడుపుమంట చల్లారింది. మీకు అనుమానంగా వుంటే మా గుడిసెదగ్గర మామిడి తోపులో ఈశాన్యమూల రక్తంతో తడిసిన గుడ్డలూ, హత్యచేసిన పదునైన కత్తీ పాతిపెట్టి వచ్చాను. వెళ్ళి చూసుకోండి. నన్ను న్యాయస్థానానికి పంపండి. నాకు మీ యిష్టం వచ్చిన శిక్ష వెయ్యండి. నాకన్న తండ్రిని విడిచిపెట్టండి. వాడు నిరపరాధి..." అని గద్గద స్వరంతో అన్నాడు భీమయ్య.

ఇన్స్పెక్టర్ రామచంద్రరావు అంతా విని ఆశ్చర్యంలో మునిగిపోయాడు.

"బాబూ అంత చీకటితో ధూపయ్య ఇంటికి ఎందుకు వెళ్ళావురా?" అని బుజ్జగిస్తూ అడిగాడు.

శేఖరం తలవంచుకున్నాడు.

"చెప్పవేరా నాయనా?" అని గడ్డం పుచ్చుకున్నాడు. కన్నీళ్ళు గిర్రున తిరిగినయ్. లాకప్ దెబ్బలు బైటికి లాగలేని సత్యం ఒక్క లాలింపుతో వచ్చింది.

"కోమలికోసం వెళ్ళాను నాన్నా. నిన్న

(45-పేజీ చూడండి)



అభిసారిక
చిత్రకారుడు: రావాడకృష్ణ.

# విచిత్ర రహస్యం

(22-వ పేజీ తరువాయి)

గారే పెనుభూతం పీడగా మారకపోగా నీ! వెళ్ళిపోయి సుఖంగా పెళ్ళి చేసుకుంటా నని ఆశపడ్డాం" అని మెల్లిగా బైటపెట్టాడు శేఖరం.

"మనల్ని సర్వనాశనం చేసిన ఆ మహా త్ముడి మాధురితో నీకు పెళ్ళా!..." అని గర్జించాడు భీమయ్య. శేఖరం వంచిన తల ఎత్తలేదు. సౌందర్యాన్ని కోల్పోయిన చిత్తరువులాగా దిగాలుపడి చూస్తున్నాడు.

కొంచెంసేపు గుక్క తిప్పుకుని భీమయ్య శేఖరం తల చేతుల్లో నిమిరి "చూడు నాయనా! ఈ లోకం ఎంత చిత్రమైనదో! పట్టుపడకుండా హత్య చేయాలని కలలు కని చివరికి నా అంతట నేనే దొరికి పోయాను. పరమ శత్రువుగా నేను భావించిన వాడి మాధుర్నే నువ్వు ప్రేమించి పెళ్ళాడతానంటున్నావు! అనుకున్న దొకటి జరిగింది మరొకటి! మంచిది బాబూ! నీ ఇష్టమే నా ఇష్టం! నీ ఆనందమే నా ఆనందం! నాకేముంది? వెళ్ళిపోతున్నాను. ఈ ప్రాణం ఎప్పుడు రమ్మంటే అప్పుడు! ఇవాళ నా మనసెంతో పొంగిపోతోంది. ఎన్నడూ లేని ఆనందంతో తేలిపో తోంది. నా శత్రువుని మట్టుపెట్టినా నే విజయగర్వంతో కాదు. ఈ లోకంలో కోపాలూ ద్వేషాలూ కలకాలం నిలవవని నిజం ఇప్పుడు తెలుసుకున్నాను. కలకాలం నిలిచేది ఒక్క ప్రేమ బాబూ!".

"ఏమిటి నాన్నా?" అని తండ్రి ముఖం లోకి ఆశ్చర్యంగా చూస్తూ అడిగాడు శేఖరం.

"ప్రేమరా తండ్రీ! అబద్ధాలు అల్లా రైన నా బాలికతో ఇవాళ నిజం పలికిం చింది. అన్ని తప్పులు తిన్నా నిజాన్ని లోపల దాచుకునేట్లు చేసింది!" అం టుంటే భీమయ్య కంఠం వణికిపోయింది. కన్నీళ్ళతో చెక్కిళ్లు తడిసిపోయినయ్.


"అక్కడే దొరికినయ్ సార్! ముసలాడే ఖూనీచేశాడు" అంటూ హెడ్ కానిస్టేబులు కత్తినీ, గుడ్డలనీ తీసుకొచ్చి అధికారి ముందు పడేశాడు.

"నేను చెబితే విన్నారా!" అంటూ భీమయ్య అధికారివైపు చూశాడు.

"ఇంత చిత్రమైన కేసు నా సర్వీసులో ఎన్నడూ ఎరగను" అంటూ అధికారి కుర్చీ లోంచి లేచాడు.

తండ్రి కొడుకులు ఒకళ్ళకేసి ఒకరు చూసుకుంటూ కదలకుండా కూచున్నారు.

తానుమాత్రం ఆగనంటూ గోడగడియారం కదిలిపోతోంది! ★


దుస్తులు క్రుంగిపోయే బాధను తప్పించుకోండి! మీరు కొనే బట్టల లేక బట్ట తయారుగా ఉన్న దుస్తులను కొనునప్పుడు వాటి మీద 'సాన్ఫొరైజ్డ్' ('Sanforized') లేబిలును చూడాలని తప్పక జ్ఞాపకముంచుకోండి. 'సాన్ఫొరైజ్డ్' లేబిలుగల బట్టతో కుట్టిన దుస్తులు చాల సార్లు ఉతికినా కూడ చాలనట్లుగా ఎన్నటికీ క్రుంగవని మీరు నమ్మవచ్చును!

లేబిలు మీద 'సాన్ఫొరైజ్డ్'
గుర్తు ఉన్నదా అని గమనించండి

అలాచేస్తే మీ దుస్తులు చాలనట్లుగా
ఎన్నటికీ క్రుంగవు!

ఉత్పత్తి చేయబడిన 'సాన్ఫొరైజ్డ్' అనే ట్రేడు మార్కునకు అధికారులైన క్లూయెట్, పీబాడి అండ్ కంపెనీ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఏ.లో సంస్థాపితము) వారిచే ప్రచురింపబడినది. ఈ కంపెనీ యొక్క కచ్చితమైన ప్రమాణములకు తగినట్లుగా క్రుంగకుండా ఉండే బట్టమీదనే 'సాన్ఫొరైజ్డ్' ట్రేడ్ మార్కు వేయుటకు అంగీకారము యిస్తాము.

వివరములకు: 'సాన్ఫొరైజ్డ్' సర్వీస్, 86 మెరీన్ డ్రైవ్, బొంబాయి 2